ఆనకట్ట నిర్మాణములోని లోపాలవల్ల కట్టనుండి నీరు చిమ్మి కట్టక్రింది ఇళ్ళన్ని తేమకు గురయి జననివాస యోగ్యముగా లేకుండా అయినవి. నివాసితులందరు బిన్న రుగ్మతలకు గురి కాగా వారికి కనీస వైద్యసదుపాయాలు లేక మరణించినవారు అనేకులు ఉన్నారు.

ఈ ప్రాజెక్టుకు సమీపములో ఉన్న గ్రామాలు, సంగారెడ్డి, పటాన్‌చెరు వంటి పెద్ద టౌన్‌లకు కూడా తాగునీరు ఇవ్వలేదు. అదే బి.హెచ్.ఇ.ఎల్.కు ఇచ్చినారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ మరియు రెడ్‌హిల్స్‌కు, హైద్రాబాద్‌లోని ధనిక మరియు సెట్లర్‌ల కాలనీలకు స్విమ్మింగ్‌పూల్స్, ఐస్ ఫ్యాక్టరీస్, ఐస్‌లాండ్స్, డిస్నీలాండ్స్‌లకు నీరు ఇచ్చినారు. ఇది తెలంగాణ వారి బలహీనత, ఆంధ్రుల దోపిడికి పరాకాష్ఠ. ఈ ప్రాజెక్టువల్ల మెదక్ జిల్లాలోని 16 మండలాలలోని 96 గ్రామలు నష్టపోయినవి. ప్రాజెక్టు నిర్మాణము ఒప్పందంలో మెదక్ జిల్లాలోని వ్యవసాయ భూములకు నీరు ఇస్తామని ఉన్నాగాని, హైద్రాబాద్‌కు తాగునీరే సరిపోవటము లేదని, వ్యవసాయమునకు ఎక్కడదని ఇవ్వనేలేదు, సరికదా మరిన్ని పైపులైనులు వేసి, హైద్రాబాద్‌కు మరింత నీరు చేరవేసిరి.

ఈ ప్రాజెక్టు నిర్మాణము వలన ఇదివరకే మెదక్ జిల్లాలో నిర్మాణమైయున్న నిజాం సాగర్ ప్రాజెక్టు ఎండిపోయినది. దీని ఆయకట్టులో ఉన్న లక్షలాది ఎకరాలు బీడు పడిపోయినది. సింగూరు ప్రాజెక్టు మెదక్ జిల్లాకు ఒక శాపంగా మారింది. మెదక్ జిల్లాలో ఇదివరకు ఉన్న ప్రాజెక్టులు ఎండిపోయినవి. సాగునీరు లేక భూములు బీడుభూములుగా మారినవి, త్రాగునీరు లేకుండా పోయినవి, భూగర్భజలాలు లేకుండా బోరుబావులు ఎండిపోయినవి. జిల్లాలో వేలకొలది వాగులు ఉండేటివి. వాటికి అడ్డుకట్టలు వేసి, వాటి నీటిద్వారా వ్యవసాయము చేస్తుండేవారు. ఇప్పుడు వాగులు అన్ని ఎండిపోయినవి. అడవులలో ఉండే చెట్లు ఎండిపోయినవి. గ్రామాలు అన్ని నిర్మానుష్య గ్రామాలుగా మారుతున్నవి.

వ్యవసాయ వృత్తులు, ఇతర గ్రామవృత్తులు అన్ని లేకుండపోయినవి. చేతనైనవారంత ఇంత బ్రతుకు తెరువులకై ఇతర ప్రాంతములకు వలస వెళ్ళినారు. స్త్రీలలో కొంతమంది వృత్తులు దొరకక అనైతిక పనులకు పాల్పడి జీవనము గడుపుకోవాల్సి వస్తున్నది.

హైద్రాబాద్‌లో ఉండే వలసవాదుల త్రాగునీరు, స్నానము నీరు ఉద్యానవనముల నీరు, పరిశుభ్రతకు వాడే నీరు గురించి మంజీర నీటిని అనేక పైపులైన్ల ద్వారా తరలించి, ఈ వలసవాదులు మెదక్ జిల్లాను సర్వనాశనం చేసినారు. తెలంగాణ వారిపై మానవ కనికరమైన లేకుండా వలసవాదులు నీటిని దోపిడి చేసినారు.

నేను, మరియు ఉద్యమకారులు, విద్యార్థులం అందరం నిజనిర్దారణలో ఈ దోపిడిని గ్రహించి దీనికి పరిష్కాము, ఆంధ్రులను ఇక్కడ నుంచి వేరుపరచి తెలంగాణ రాష్ట్రమును తిరిగి ఏర్పాటు చేయటమేనని గ్రహించి, సమస్యల పోరాటం కంటే, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పోరాటమే ముఖ్యం అనుకొంటిమి. సింగూరు ప్రాజెక్టు ద్వారా నీటి దోపిడి సమస్యల వంటివి మరి ఎన్నో వెలుగులోకి వచ్చినవి. ఆంధ్రులు సింగూరు నీటిని దోచినట్లే తెలంగాణ వారి ఉద్యోగాలు దోపిడి చేసినారు. భూమిని దోపిడి చేసివారు. తెలంగాణవారి అధికారాలు దోపిడి చేసి వారి ఉనికినే లేకుండా చేసినారు. దీనికంతకు ఏకైక పరిష్కారము తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మాత్రమే అని నిర్ధారణకు వచ్చిన.

1999 సెప్టెంబర్‌లో సింగూరు నుండి మల్లిఖార్జునపల్లికి నేను విద్యార్థులతో కలసి అవగాహన యాత్రలో బయలుదేరా. గ్రామ చౌరస్తాలో ఒక మజిలీలో ఉదయము ఒక చాయి దుకాణము దగ్గర అగి అందరం వార్తాపత్రిక చదవటం జరిగింది. అందులో కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు (అప్పుడు ఆయన శాసనసభ ఉపాధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ సభ్యులు). తెలంగాణ గురించి విద్యుత్ సంబంధించిన ఒక ప్రకటన చేసినారు. దానికి నేను స్పందించి మరి ఎన్నో విషయాలు జోడించి పత్రికలకు ఇవ్వటం జరిగినది. దానిని చదివిన చంద్రశేఖర్‌రావు గారు మరుదినమే నన్ను పిలిచి, దినము అంతయు ఆయన ఇంట్లో తెలంగాణ అంశంపై సమగ్ర అవగాహన చర్చ జరిపి మమ్ములను సంతృప్తి పరచి మా భావాలతో తను కూడ సంతృప్తిచెందినారు. తదనంతరం తెలంగాణ రాష్ట్ర సమితి రాజకీయ పార్టీ ఏర్పాటు చేసినపుడు నన్ను పార్టీ నిర్మాణంలో భాగస్వామిని చేస్తూ పార్టీ రాష్ట్ర సెక్రటరీగా నియుక్తురాలు చేసినారు. ఈ విధంగా నేను టి.ఆర్.ఎస్‌లో ఒక మహిళగా తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకున్నాను.



# The Travails of My Telangana Journey

**Dr. Harsha**
C.S.,BHMS,
Sec'bad

'Telangana' - The word in itself means so much to me and brings to my mind many varied emotions.Though I have been associated with this issue since last year(2010), I was subconsciously connected to it much before that. It is a known fact that our family,our upbringing and the surroundings influence us during our growing years. My father, a staunch Telangana supporter, has been a part of the 1969 agitation. As a school student, I thought, "united we stand,divided we fall" sounded good and wondered why people yearned for division. That was when my father had to intervene and explain the history and the injustices so that I could understand and justify it.Until recently, my life was very simple with college, home and T.V. and nothing much beyond that.

When the T-thunderstorm struck in november 2009, I completely supported it and wanted it to go ahead and succeed. All I did was watch T.V. for hours together,the politicians,the students and the common man as though they are some 'specific' or 'special' persons and I was not one among them. That was when something struck me. Why should only those students fight and suffer and for how long? They are doing it for all and if they succeed ,the fruits would be relished by everyone including some undeserving persons. Hence, I felt it was time to pull my sleeves up and get involved and do something. I also happen to recall few words, "If you happen to be at a scene of crime, not only does the culprit get the sin but some percent of sin is also reserved for the bystanders, who watch and do nothing to prevent it".During these times, a lot of activity was going on in my college - 'Raastha-Roko' in front of the college,the college name rightly changed to Telangana Homoeopathic College from Jaya Surya Potti Sriramulu Government Homoeopathic college (JSPSGHMC), the walls were painted 'TG' all over and pasted with some hard facts . I was happy when I came to know about it as I wanted the involvement of homoeopaths also in the movement.

On 2/1/2010, some of us visited Gandhi Medical College to extend our support to the students on relay hunger strike. I was really excited as this was my first exposure to the movement and I was quite unaware how it would be. Just then, someone prompted my name and I was asked to speak. It was a surprise as I was unprepared and had really no idea what to speak but I had no other go. I started, though little shaky in beginning, I went on. I spoke in simple words, all my feelings for Telangana, how I wanted to make it a better place, develop it but was wondering how to proceed with it. Why do we need a judicial system when justice is being denied to the common man and judgement is in favour of a person having either money or power? What should we do to stop all this and how do we start? I kept speaking as I had no time limit but a co-operative audience.It was here that my fellow Homoeopaths got to see a different side of this Harsha. I was happy to share my feelings and express them and knew somewhere deep that the journey has begun.

The next day, on 3/1/2010, I was there at the vidyarthi garjana,OU campus. The crowd was an ocean but managed properly and being there in itself was a great sense of accomplishment.As days passed by, I read in newspaper about letters being sent to the Prime Minister, pressurizing him on the telangana issue. I reached the Arts college with some matter to be sent to the him. Just when I was about to leave,I saw a lady talking to some people around.Out of curiosity, I approached her and introduced myself. She was very simple and spoke so well that the two of us ended up sitting for that day's relay hunger strike and discussing a whole lot of issues. Till date,I feel fortunate to know this gem of a person Ms. Vimala. K with whom I can share anything without doubt and ask for a second opinion. The next day being Sankranthi, we planned for colourful rangoli-cum-graffiti in front of the Arts College. It was a cloudy day yet wonderful to meet all those who gathered there and collectively colour the ground sans inhibitions.

On 22/1/2010, the 'Vaidhya Garjana' had me speak to a wide audience at Osmania Medical College. I mentioned that the medicos no longer want to be affiliated to the NTRUHS. I was appreciated and blessed for the few impactful words I have spoken there.What I realised is that - our thoughts don't go waste and it is always better to share them with others, which inturn gives us more ideas.The next day, a horde of our college students made it to the Ranabheri. Through this, I came across some dedicated members and

participated in some events whenever possible ,like one of them being the blood donation camp organised by us on 30/1/2010, at our Hospital premises. The event was a success with many of our students enthusiastically donating blood for the first time and being very proud of it.

As time passed by, I was in touch with the movement through meetings, rallies,'dhoom-dham' and most of the times, I would come across at least one known person from our common circle of Telangana supporters.

2010 year's Republic day would perhaps,be a memorable one for me ,when the Telangana Women Intellectuals met at the Sundarayya Vignyana Kendram. It was pleasant to see a perfect blend of women intellectuals from all walks of life and one couldn't ask for more.I felt more confident and enlightened at the end of the day.I want the women to reach great heights and feel more safe and secure in our Telangana.

The 'Million March' on 10/3/2011 was so far,one of the most adventurous day in this T-journey. After a long, slogan shouting walk through the lanes and bylanes, we could finally and successfully step on to the Tank Bund,much to our astonishment.I felt as though we just passed through the 'Arc de Triomphe'. It was a joy to see so many make it there despite heavy and tight security,thanks to the Telangana spirit. I believe, never again would we get to see Tank Bund that way, where people could happily walk, sing,dance or just do whatever they want to do there.As a college student, I have done my bit and now when I am out of it, I want the activity to continue as this the only Govt. Homoeopathic college of Telangana and if the Telangana Homoeopaths want to voice their opinion, it has to come possibly from here.For this reason, I would encourage our students to attend some events but it should not be always me literally pushing them but they should have their own conscience and behave responsibly.My contribution might be just a small drop in this huge ocean but all I would say at the end is -"Homoeopathic pill for Telangana Bill". Jai Telangana!

# పునాదిరాయి

ముఖాముఖి

*షహనాజ్ ఫాతిమా*
*కరీంనగర్*

అనాది నుండి ప్రపంచంలో ఎక్కడైనా విపత్తులు, యుద్ధాలు, సంక్షోభాలు, ఆందోళనలు, ఉద్యమాలు జరిగితే ఆ ప్రభావం అధికంగా మహిళపైనే పడుతుంది. క్షోభ మిగిలేది 'అమ్మ'లకే.

**పెనం లోంచి పొయ్యిలోకి**

అన్యాయంగా తెలంగాణని "పెనం పైనుంచి పొయ్యిలో" పడేసినప్పటి నుండి నేటివరకు జరిగిన ఉద్యమాల్లో, భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరి పై ప్రత్యక్షంగానో / పరోక్షంగానో తల్లి ప్రభావం అపూర్వం, అనితర సాధ్యం.

**అమర వీరుల జీవితాలు పునాదిరాళ్ళు**

ఉధృతంగా, నిరంతరంగా (రెండోవిడత) ఉద్యమంచేసి తెలంగాణ సాధించుకున్నం. ఉద్యమంలో అసువులు బాసిన అమర వీరులు కడుపు కోత మిగిల్చారు. తెచ్చుకున్న తెలంగాణ సౌధం పునాదుల్లో అమ్మలు తమ పిల్లల జీవితాలను పునాది రాళ్ళలా ప్రతిష్టించారు.

**పునర్నిర్మాణ సౌధం**

తల్లుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ పునర్నిర్మాణ సౌధ నిర్మాణం సజావుగా, ప్రజల ఆశయాలకు అనుగుణంగా జరగాల్సిఉంది.

తెలంగాణ ఉద్యమంలో బలియైన తన కొడుకును తలచుకుంటూ, మౌనంగా రోదిస్తూ తన జీవితాన్ని ఏకాకిగా గడుపుతున్న అలాంటి ఒక దీనమాత వీరగాథ... ఇది...

ఆమె పెంచాల విజయ. షాద్‌నగర్ పుట్టిన ఊరు. పెళ్ళైన తర్వాత మెట్టినింటికి (బూరుగుపెల్లి) చేరింది విజయ. భర్త నర్సయ్య. అతను ఆ ఇంట్లో గారాబాల చిన్నకొడుకు. ఆడింది ఆటగా సాగేది అతని జీవితం. తాగుడుకు పూర్తిగా బానిసయ్యాడు. అప్పుల్లో, అనారోగ్యంలో కూరుకు పోయాడు. ఉన్న ఊర్లో జీవితాన్ని గడపడం కష్టమయింది. ఉన్న ఊరొదిలి విజయను కొడుకు వెంకటేశ్‌ను తీసుకొని బ్రతుకుతెరవు కోసం సిరిసిల్లకు బ్రతకడానికొచ్చాడు. నర్సయ్య సాంచల పని, విజయ బీడీలు చుట్టి బ్రతుకు వెళ్ళదీస్తూ వచ్చారు. కానీ తాగుడు మాత్రం ఇంకా ఎక్కువైంది కానీ తక్కువ కాలేదు. రోగం తీసుకుంటూ, తీసుకుంటూ నర్సయ్య చనిపోయాడు. విజయకు తల్లి, దండ్రీ లేరు. మెట్టినింటోళ్లు గడపతొక్కనీయ లేదు. అలాగే బీడీలు చుడుతూ కూలీ పనిచేస్తూ వేంకటేశ్‌ను ఇంటర్ చదివించింది. అలాగే భర్త

చికిత్స కోసం చేసిన అప్పులు కొంచెం కొంచెంగా తీరుస్తూ ఉంది.

***తెలంగాణ కోసం వేంకటేశ్ కలత***

ఇంటర్ తర్వాత వెంకటేశ్ తెలంగాణ మూవ్‌మెంట్‌లో పాల్గొంటూ ప్రతిరోజు తల్లితో తెలంగాణకు జరిగిన అన్యాయం గురించి, తెలంగాణ వస్తే బాగుపడే జీవితాల గురించి చెప్పేవాడు. తెలంగాణపై చిదంబరం ప్రకటన వచ్చిన రోజు వేంకటేశ్ సంతోషం అంతాయింతా కాదు. విజయ కొడుకు సంతోషం చూసి సంబర పడింది. ఇంక కొడుకులాంటోళ్లందరికి కొలువులొస్తాయని ఆశ పడింది.

***కాని, ఏంజరిగింది. ఆమె మాటల్లోనే.......***

“తెలంగాణను ఇచ్చినట్లే ఇచ్చి మల్లా ఎనక్కు తీసుకున్నరు. ఆరోజు మరుసటి తెల్లారే మాఓడు పాత పెట్రోల్ పంపు కాడ నడిరోడ్డుమీద కాలబెట్టుకున్నడు, మాకు తెల్సింది. హైద్రాబాద్ దీస్కపోతుంటే తోవల్నే జీవనం పోయింది. తెలంగాణ కోసం కోట్లాడేటోళ్ళంతా వచ్చింద్రు. ఆరోజు ఖర్చు పెట్టుకున్నరు. నేను బయటకి రాలే – ఎవర్నేమడగాలె..

మాఓడు 12 సదువుకున్నడు. “తెలంగాణ వస్తే, కొలువులస్తాయ్, అమ్మా! నిన్ను మంచిగా చూసుకుంటనే” అనేటోడు. గిట్ల ఎవలక్కావొద్దు.

***మన కొలువులు మన పిల్లలకే***

ఇగ ఇప్పుడు తెలంగాణ వచ్చింది. మన తెలంగాణల కొలువులన్నీ ఈడి పిల్లలకే ఇయ్యాలి. ఎవలకు అన్యాయం జరగొద్దు.

***ఆమె బ్రతుకు***

ఇప్పుడు ఆమెకు నా అన్న వాళ్ళు లేరు. ఆమె తెలంగాణ తల్లి, ఒంటరి. వీలైతే కూలీ కెళుతుంది. వీలు కానప్పుడు కొన్ని బీడీలు చేసుకుంటుంది. భర్త జబ్బు ఖర్చులకయిన అప్పు తేర్చుకుంటుంది.

***ఆమె అన్యాయాన్ని సహించదు***

ఆమె వీధిలో ఎవరికి అన్యాయం జరిగినా ముందుంటుంది. అందరికి ధైర్యాన్నిస్తుంది.

***ఆమె ఆశ***

ఆమె ఆశ ఒక్కటే “ఇంకెవరు కూడా ప్రాణాల్ని బలిపెట్టొద్దు. ఉండి సాధించాల కానీ, పోయికాదు. వచ్చిన తెలంగాణ ఫలాలు అందరికి సమానంగా అందాలి. ఎవరూ అన్యాయమై పోకూడదు”.

# ఆమె పోరాటం

**- ముక్త టీం**
హైదరాబాద్

రోజువారీ వ్యాపకాల్లో, స్థిరపడిన సమాజ కట్టుబాట్లలో దిగబడిపోయిన పౌరులు ఉద్యోగులుగా, కుటుంబాలను కొనసాగించే గృహస్థులుగా ఊరుకులు పరుగులుగా వంతెన దిగి మలుపు తిరుగుతున్న దృశ్యం ఎన్.సి.సి. గేట్ దాటగానే ఉన్నట్లుండి మారిపోయేది. రోజంతా కాల్పుల మోతతో ఉస్మానియా క్యాంపస్ దద్దరిల్లుతున్న సందర్భమది. ఏకకాలంలో కన్పించే ఈ ద్వంద్వాలను అర్థం చేసుకునే చారిత్రక సందర్భం తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నో పాఠాలు నేర్పింది. అలాంటి అనుభవాల్లో ఒకటి...

ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థినులపై పోలీసులు క్రూరంగా జరిపిన లాఠీచార్జీలో ఎంతోమంది గాయాల పాలయింద్రు. తీవ్ర గాయాల పాలైన స్వప్నతో పాటుగా 10-15 మంది విద్యార్థినులను ఏయంఎస్ హాస్పిటల్‌కి తరలించారని తెలిసి మేం హుటాహుటిన వెళ్లినం. ఆసుపత్రి బైట కొందరు మీడియా వాళ్ళు దెబ్బలు తగిలిన ఓ యువకున్ని ఇంటర్వ్యూ చేయడం కన్పించింది. తన శరీరం మీది లాఠీ దెబ్బలను చూపుతూ 'తెలంగాణ కోసం నేనేమైనా చేస్తా" అంటూ ధర్మాగ్రహంతో ఊగిపోతున్న ఆ విద్యార్థిని దాటుకొని మేం వార్డులోనికి పోయినం. అక్కడ మాకు కంటతడిపెట్టే దృశ్యాలెన్నో కన్పిచ్చినై. కాళ్ళూ, చేతులు విరిగి నొప్పితో బాధపడే ఆ విద్యార్థినులతో మాట్లాడినప్పుడు " ఈ దెబ్బల బాధ కంటే పోలీసుల అవమానకరమైన ప్రవర్తనే తమకు ఎక్కువ బాధ కల్గిస్తోందని" చెప్పింద్రు. ఇంతలో ఈ విద్యార్థినులతో మాట్లాడడానికి బైటవున్న మీడియా వాళ్ళులోనికి వచ్చింద్రు. అంత వరకు మాతో ఎన్నో విషయాలు పంచుకున్న విద్యార్థినులు మీడియా వాళ్ళను చూసి ముడుచుకుపోయింద్రు. వాళ్ళడిగిన ప్రశ్నలకు ముక్తసరి సమాధానాల నివ్వడం కన్పిచ్చింది. మేమున్న రూమ్‌లోకి మీడియా రాంగనే అప్పటి వరకు మాతో మాట్లాడుతున్న విద్యార్థిని గబుక్కున తన మొకం మీదకి చున్నీ లాక్కుని అటు తిరిగి పడుకుంది. మీడియా వాళ్ళ ప్రశ్నలకు అటు తిరిగే ముక్తసరిగా జవాబిచ్చింది. తన పేరు చెప్పడానిక్కూడా నిరాకరించిందామె. మీడియా వాళ్ళు చేసేదేం లేక వెళ్లిపోయింద్రు. వాళ్ళు వెళ్ళి పోయిన తర్వాత ఆమె ఇటు తిరిగింది. పోలీసుల నెదురించి నిలిచిన ఆమె ఉద్యమ

చైతన్యం మాకు తెలుసు. అందుకే ఆశ్చర్యపోతూ మీడియా ముందు మొగమెందుకు చాటు చేసుకున్నవు? అని అడిగాం. దానికి ఆ అమ్మాయి 'అక్కా–పోరాటం అవసరమని తెలుసు. అందుకే ఉద్యమంలో పూర్తికాలం వెచ్చిస్తున్న. ఐతే ఇప్పుడు ఈ దెబ్బలూ, నా మాటలు గనుక మా యింట్లో వాళ్లకి తెలుస్తే వెంటనే నా చదువాగిపోతుంది. నా విద్యార్థి జీవితానికి తలుపులు మూసుకపోతై – అందుకే మొకం దాసుకున్న" అన్నది. పోరాటంలో దెబ్బలు తాకిన యువకుడు వీరునిగా గర్వంతో ఉప్పొంగే పరిస్థితి ఒకవైపు తాకిన గాయలను దాచుకొని తన పోరాటాన్ని కొనసాగించాల్సిన యువతి మరొకవైపు. ఈ వైరుద్యాలలో గల్లంతయిపోతున్న వీర వనితలెందరో అనుకుంటూ మేం తల్లడిల్లుతూ బైటకి నడిచినం.

## పార్లమెంటులో వెంటనే తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టాలి
## తెగించి కొట్లాడుదాం - తెలంగాణ సాధిద్దాం
## తెలంగాణ మహిళా విద్యార్థి సంఘం పిలుపు

ప్రియమైన మిత్రులారా!

సమాజంలో సగభాగం మహిళలు. మహిళల పాత్రలేని ప్రపంచాన్ని ఊహించటం కష్టం. ఎందుకంటే ప్రపంచంలోని ప్రతి రంగంలో స్త్రీ తనకంటూ ప్రత్యేక గుర్తింపును పొందుతూ సమాజంలో కీలక పాత్రను పోషిస్తోంది. "ఒక సమాజము అభివృద్ధి చెందాలంటే అక్కడ వుండే మహిళలు అభివృద్ధి చెందినదాన్ని బట్టి వుంటుంద"ని మహోపాధ్యాయుడు కార్ల్‌మార్క్స్ పేర్కొన్నారు. అంటే మహిళలు అభివృద్ధి చెందితేనే ఆ సమాజం లేదా ప్రాంతము అభివృద్ధి చెందుతుందని మనకు అర్థమవుతుంది.

నేటి ఆధునిక మహిళ విద్యను అభ్యసించి ఉన్నత పదవులను పొందుతున్నది. విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకుంటున్నది. ప్రస్తుతం ఆధునిక ప్రపంచంలో మహిళలు అన్ని రంగాలలో తమ సత్తాను చాటుకుంటున్నప్పటికీ వారిపై జరుగుతున్నటువంటి దోపిడీ అణచివేతలో మాత్రం ఎలాంటి మార్పు లేదు. ప్రపంచంలోని ఏ దేశంలోనైనా ఏ ప్రాంతంలోనైనా మహిళలు అణచివేతలను ఎదుర్కొంటూ వస్తున్నారు. దేశాలను బట్టి, అక్కడి పరిస్థితులను బట్టి మహిళలు ఎదుర్కొనే సమస్యలలో హెచ్చు తగ్గులు వున్నాయేమోకాని అసలు సమస్యలే లేవని చెప్పే ధైర్యం ఏ ఒక్కరికీ లేదు. మహిళలపై అధికంగా దాడులు జరిగే ప్రాంతంగా మొదటి స్థానంలో ఢిల్లీ నిలవగా, ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో వుంది. మహిళా హోం మంత్రి నాయకత్వంలో అత్యధికంగా మహిళలపై దాడులు జరిగిన జాబితాలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానాన్ని కలిగివుందంటే మహిళల సాధికారత గురించి గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాల యొక్క డొల్లతనం బయటపడుతుంది.

తెలంగాణ ప్రాంతం మిగతా ప్రాంతాలతో పోలిస్తే సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విద్యా - ఉద్యోగుల పరంగా వెనుకబడిన ప్రాంతం. దీనికి ముఖ్యకారణం తెలంగాణ ప్రాంతం అంతా నిజాంల పాలనలో వుండటం వలన ఇక్కడ ప్రజలు అనేక అణచివేతలను ఎదుర్కొన్నారు. మగవాళ్ళే బ్రతకలేని పరిస్థితులు వున్నా ఆ రోజులలో మహిళల పరిస్థితిని ఊహించుకోవచ్చు. తెలంగాణ ప్రాంతం అంతా భూస్వాముల, దేశ్‌ముఖ్‌ల, దొరల పెత్తనం కింద వుండేది. వాళ్ళు ఏది చెప్తే అదే న్యాయంగా, ఏది చేస్తే అదే చట్టంగా వుండేది. ఆడపిల్లల మాన ప్రాణాలకు రక్షణలేని భయంకరమైన రోజులు అవి. భూస్వాములు తమ గడిలలో ఆడపిల్లలను బంధించి సంవత్సరాల తరబడి లైంగిక దాడులు జరిపేవారు. కూతురు లేదా ఆడపడుచుల వివాహ సమయంలో వారికి తోడుగా ఆడపిల్లలను ఆడబాపలుగా అత్తవారి ఇంటికి పంపేవారు. జోగిని రూపంలో ఒక ఊరి ఆడపడుచుపై ఆ ఊరి పురుషులంతా లైంగిక దాడులకు పూనుకొనేవారు. తెలంగాణ జిల్లాల్లో జోగినీ వ్యవస్థ నేటికీ కొనసాగడం స్త్రీల యొక్క దురవస్థను తెలియజేస్తున్నది. వంటి పిల్లల తల్లులను పిల్లలకు పాలు ఇవ్వకుండా చేసి ఆ పాలను దొప్పలలో పిండించి పొలాల్లో చల్లించేవారు. ఇటువంటి ఘోరమైన పరిస్థితులను ఆనాటి తెలంగాణ ఆడపడుచులు ఎదుర్కొన్నారు. వీటికి వ్యతిరేకంగా ఆరుట్ల కమలాదేవి, రావి సీతాదేవి, మాడపాటి మాణిక్యమ్మ మొదలైనవారు పోరాడినారు. నాడు నిజాం పాలన అయితే నేడు సీమాంధ్ర పాలనలో అణచివేతలకు గురి అవుతున్నారు. సంస్కృతి, కట్టు బొట్టును, ఆచార వ్యవహారాలను చులకన చేస్తున్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో వెనుకబడిపోయాము. నిరక్షరాస్యత ఉపాధి అవకాశాలు లేకపోవడంతో ఆడపిల్లలను పెంచే స్తోమత లేక శిశు భ్రూణహత్యలకు తల్లిదండ్రులు పాల్పడుతున్నారు. అంటే ఆడపిల్లగా జన్మించే హక్కునే కోల్పోతున్నది. ఒకవేళ పుట్టినా పురిటిలోనే చంపివేయటం లేదా ఆడపిల్లలను అమ్ముకోవడం అనేది ఎక్కువగా జరుగుతున్నది. దారిద్ర్యం వెంటాడుతుండటంతో దిక్కుతోచని పరిస్థితులలో తల్లిదండ్రులు ఈ పరిస్థితికి నెట్టబడుతున్నారు. ప్రభుత్వం ఎంతో ఉదారంగా మాతా శిశు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నట్లు ప్రణాళికలలో చూపుతున్నారు. కాని అవి అన్నీ నీటిలో రాతలే తప్ప మనకు ఉపయోగపడేవి కావని స్పష్టం అవుతున్నది.

విద్యా రంగంలో అమ్మాయిల సంఖ్యా తక్కువగా వుంది. మన చుట్టుపక్కల అక్కాచెల్లెళ్లు ఎంతో మంది చదువుకోవాలని అనుకున్నా, ఆర్థిక పరిస్థితులు సహకరించక చదువుకు దూరం అయిన వాళ్ళు మనకు కనిపిస్తున్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి విద్యార్థి వ్యతిరేక విధానాల ఫలితంగా సామాన్య, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాలవారు డబ్బును చెల్లించే పరిస్థితిలేక, తప్పని పరిస్థితుల్లో విద్యకు దూరమవుతున్నారు. కనీసం నూటికి ఒక్కరు కూడా పీజీ స్థాయి విద్యను అభ్యసించలేకపోతున్నారంటే విద్యా రంగంలో మహిళలకు జరుగుతున్న వివక్షతను అర్థం చేసుకోవచ్చు.

అమ్మాయిల సంఖ్యను బట్టి ఈ రోజు సంక్షేమ హాస్టళ్ళుగాని, గురుకుల పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాలను నిర్మించటం లేదు. తెలంగాణ జిల్లాలలో కొత్తగా ఏర్పడిన విశ్వ విద్యాలయాలకు యుజిసి నుంచి సరిగా గ్రాంట్స్ మంజూరుకావటం లేదుకాని కడపలో కొత్తగా ఏర్పాటయిన యూనివర్శిటీకి మాత్రం రెండు వేల కోట్లను చెల్లించి అన్ని సౌకర్యాలతో నిర్మించారు. అంతేకాక నాలుగు జిల్లాలు గల రాయలసీమకే మహిళా యూనివర్శిటీ వుంటే పది జిల్లాలు గల తెలంగాణలో మహిళ యూనివర్శిటీ సంగతి పక్కనపెడితే బాలికల పాఠశాలలు సరిగా లేవు. అమ్మాయిల రక్షణకొరకు ఎటువంటి చర్యలు చేపట్టని ఈ ప్రభుత్వాలు

# THE BRONZE POET IN MILLION MARCH

***Vimala.K***

March 10th 2011, Hyd.

"హుసేన్‌సాగర్‌లో తేలే శవాలు మావి, ట్యాంక్‌బండ్‌పై విగ్రహాలు మీవా?!!" said one Telangana poet long back. I felt it more than ever before when I went to Million March to connect myself with the many spirited individuals who are struggling for justice.It was a hot day.Sun was bright right on top of Hussain Sagar.Melting shadow under my feet made my being complete.No 'baggage' to carry.I held my head high as I climbed up to the tank bund.I made my way by the side way of katta misamma;the godess for the protection of the lake.Once she had no shape,no image.She is a rock,a tree,a cheruvu katta."నీవు వలచి మెచ్చిన చీమ కూడా రుద్రుడు కాదా....!? says a woman poet of Telangana in 12th century.Our ancisters truely turned a simple rock into a woman warrior with their deep concern for the lake.She guarded the 'katta' from the mean forces .She assured those people who beleived in nurturing their surroundings.Now she had been pushed down and moulded into a concreat statue of lower road of the tank bund.cheruvu katta lost many of her companions and became a road,the symbol of the "devolopment".

"Paths are too downtrodden to speak up,Thorns may have some thing to say!"? I remembered these words as I cross the sharp shining barbed wire to reach upper road.Up there, In a glance I looked at the peoplescape. I was fascinated to see how the tank bund road turned into a path,an expression of possibilities.Before,I witnessed the grand "national" high way that runs across our villages turning into a space for the creative imaginations of our villagers' resistance.Only then I realized that sowing jawar and even fishing can be possible on a 'daambar' road as part of protest!! It gave me

immense confidence to jump into the public zone in the quest for a better society.At the Tank bund,I witnessed again the transfarmation of the road into a path for freedom and expression. I saw every woman activist from Telangana walking with self esteem. Spontaneous slogans were echoing like rhythmic drum beat. I started giving slogans along with my friends in full voice. I joined with people who were marching from this end to that end of the Tank Bund with great confidence. Their cheering smiles were glowing like green blades of grass. I melted in their collective gaze for a better society. I sang in a roaring tone. I anticipated this day of collective action. I was intoxicated with the beautiful spirit of my friends. Suddenly, empty bottles and cutting-edged rocks were hitting like hail at the iron block that was molded into a human shape. I shot through the frenzied crowd to the bronze poet. People were shouting, screaming 'hey-ammaa, go away, go away……stones…stones". I struggled to grab the rod from his hands.

He asked me 'who are you to stop me?"

I said 'I am your sister, don't you recognize me!? I am with you all these years, didn't I?"

As he continued his work, he said from under the mask, "I don't know you, how can you call me your brother…. you did not come to rescue me when they were stumping me? When they were crushing my expression…when they were erasing my collective past...Tell me sister… am I not worth enough of this Iron block which you try to rescue??"…..

I was startled by his question. I looked up into the frozen iron face of my beloved poet. His eyes were static. His gaze was at the sinking sun behind Buddha. I wanted the bronze poet to say to me that he needs me, I wanted him to say 'protect me... my reader'. But he was quite and peaceful as if he liked being hit. I remembered his words "die…..you worthless beings of rotten bones….." I saw the iron face that started glowing in patches. The crashing sound of the rod reminded me of the stone crushing sound near our village mango grove, next to the forest. How much I cried when I saw our village rock hill was blasted! How much it pained me to see our forest being destroyed! How cruel was the sound of those giant machines that deafened

my ears!  When I cried out for my hills, birds, trees, lakes, land, my people…….no one listens to me…..how much destruction……….
“But sister……I listened to you” said the man in the mask, as if he is reading my thoughts.
“What did you say?” I said surprisingly.
“I said I listened you, that is why I am here”…….But…
I struggled to say something.
”but you don’t like what I am doing” he said coolly as he broke the bronze statue hand with the book.
“Yes…..I don’t like this, I insist you… stop this”….I said with fury.
”why?” he asked without turning his eyes….
”because……he is our pride”….
“To see in death a dream, in the sunset
A golden sadness-such is the poetry,
Humble and immortal, poetry,
Returning like dawn and the sunset”
Don’t you know sister; there are some great personalities in each generation in every place who lived their lives up to their values!  They are not just ornamental symbols of pride. Don’t you know this poet whom you respect so much does not want to give up his self respect until his last breath? Don’t you know he would not agree to kill his true spirit in the name of “pride”…..
“he is our dear poet”   I corrected.
“So?”….
”I don’t want to see him dying”…
Man in the mask laughed
“My dear sister….I wish the same…don’t you see….that is what I am doing”…….
”what……dismantling him!?”
“No ….I am liberating this poet from his frozen moment……I am doing what he wanted, he wants to join us…” he said as he pluck out the pen out of his hand and threw it to the crying crowd  ”be brave…..Return to life …oh poet”… Like the hand cuffs released from his hands, poet started

moving and rolled down with a thud. Man in the mask turned to me and insisted,
"sister…..take this rod……..liberate the poets……they are helpless….they want to get back their souls out from these fake prides ….I know you are worried that this act might damage our peaceful movement, but sister to stop the destruction we need to create new things… rewrite the history, sister'……
An ambulance rushed in with an alarming sound and went away with the same speed. A mother in her rush who stepped on an empty pesticide bottle fell down and with a fury picked the bottle and threw it at the Bronze poet. The bronze poet on the Tank bund road started moving and joined in the million march with the people.



# చింతన : *నవ తెలంగాణ ఆకాంక్షలు*



# Is there a ray of hope for Women in the newly formed State?

***Times of India, 02-06-2014***

After the decades of struggle for self respect, Telangana today has accomplished the first step towards liberation and self sufficiency. And this struggle certainly cannot be undermined. Neither can the contribution of the women of this region be undermined.

A look at the history of the struggle reveals that social movements in Telangana were no doubt initiated and carried out by women. The earliest examples being Sammakka and Saralamma, adivasi women who fought against the Kakatiya Empire in pre colonial era and who later became pole stars for Telangana consciousness. Even today, the Samakka Saralamma Jatara is testimony to the historical and fighting spirit of their example.

It is this legacy that Telangana women have carried forward since the 1900's to till now. Speaking of the first phase of modern awakening, Telangana women are considered next only to Bengali women who are famous for their active agency in renaissance movement.

The Library movement (Achchamamba), Depressed classes rights movement (Sumitradevi, Sadalaxmi, Laxmi bai), Reformist movement (Sarojini Devi,Hamina Hydari, Rustunja Sardorija) and the historic peasant movement (Chityala Ailamma,Jamalunnisa Baji, Kamalamma, Pramila Tai) were all driven by women from all classes of Telangana society. Women activists in the All India Women's Conference (1918), Adi Hindu social league (1910), Andhra Mahila Sabha (1930) Mahila Nava Jivana Mandali (1931) all worked against heavy odds to accomplish social change they aspired for. In fact patriarchy was challenged for the first time in practice by Telangana women's armed participation in the historic Telangana armed struggle in late 1940's. That the Tenancy act was born of this struggle is a well known fact. The central focus

of all these struggles was the liberation of women from subjugation. The agendas of the first wave of women's movement in Telangana influenced public policy. Three decades later, Telangana continues as the Centre of the emergence of autonomous women's consciousness. However, in contrast, the second waves of women's movements are yet to shape the public policy and party politics.

As an active member of the Telangana Women JAC, I have witnessed palpable insensitive tendencies towards women's agendas in the recent struggle. A simple yardstick for the situation is the space occupied by women, be it in Leadership positions in the JAC or in deliberations over State formation. It is indeed a negligible niche.

One might then question why thousands of women took up active roles in the recent movement and without a banner to gather under at that. I think it is because Telangana women seem to understand, out of experience, that their place(locale) and their female body determines their life and, that their self is strongly intertwined with the region and the fate of the region would influence their life. That said, they seem to connect Telangana liberation with women's liberation. This may be an assumption on their part given the current status of affairs. But this unique understanding (of place/region and body) also is the essence of the Adivasi womens' experiences. This situation connects Telangana women to all such women who live in so called "backward" or the regions under ruthless exploitations.

From a theoretical standpoint, Telangana movement represents gender aspirations. It may be summarized as 3 R's**. *Recognition* –** of the self, the other, language, culture, socio economic political practices, gender, caste, religion and other social forces; ***Respect*** - for these forces and ***Rejuvenation*** – of all the pluralities of life. All people's and Women's active role in Telangana movement today reflects such aspirations.

Telangana women have suffered under patriarchy-caste feudalism, male centric unsuitable development models as well as biased coastal

bureaucracy all these years. Given this, and the uninhibited contribution of Telangana women to the cause of liberation, I can only hope that the separate Telangana State will ensure proper representation of women in decision making.

Through Mukta, the Telangana Women's Collective, I propose, against this back drop, that the Telangana State Government may acknowledge 2014-15 year as 'Telangana Woman's Year'. Mukta also urges the Government to establish a 'Telangana Culture Centre' replete with Library and discussion facilities for young intellectuals, writers, poets, artists and thinkers to stay as well as interact meaningfully with their contemporaries.

Political presence of women needs to be augmented. I strongly believe that appointing a state planning commission comprised of intellectuals without any political affiliations, is an immediate need to safeguard the people's aspirations in state re-construction process. And appointments in the State Planning Commission must comprise of women intellectuals to the extent of 50% especially those women who worked relentlessly for people without any political or NGO affiliations. This is crucial for safeguarding the aspirations of the female citizens and maintaining balance in gender issues in State re-construction process.

State Wide Women Commission, minority women commission, District Wise Women's Committees as well as Village Mahila Panchayats need to be initiated with special regulatory powers across pertinent areas to address the increasing violence and discrimination against women. Regulatory powers in shaping and executing policies of excise authority, education and media should be given to the State Women's Commission. This would ensure that women are not distanced from law enforcement, legal safeguards and elevate them as active agents in solving their own problems.

Towards improving Higher Education in Telangana women, a Central university for women in Hyderabad (old city) as well as a State University for Women in Mahaboobnagar district needs to be established immediately. Districts wise Centers for Higher Studies in Humanities and Social Sciences with Women

Studies Wings need to be established. Livelihood Training Centers (Open School System) must also be undertaken with immediate effect.State education policy, State seed policy, Land execution law must be implemented as first priority.

Initiatives to reawaken Village Production Technologies/Occupational Skills must be undertaken. Special incentives must be offered to agriculture and weaving industries and revival of Mulki industries (those that were closed in united AP) are some of the special and important needs of under developed districts in Telangana. In order to protect the constitutional rights, autonomy of the forest people, Adivasi District Councils with their own tribal members need to be created. Polavaram project needs to be stopped.

While all these proposals are yet to materialize, it is with great fervor that the Telangana Woman continues to work for the democratic State, believing that the New State will offer possibilities of a better tomorrow for women.

***Vimala .K***



# నవతెలంగాణ నిర్మాణం

*జ్వలిత*
*కవయిత్రి, ఖమ్మం*

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరనుండి తెలంగాణ ప్రజలకు తమను తాము పరిపాలించుకునే అవకాశమే రాలేదు. హైదరాబాదు రాష్ట్రం భారతదేశంలో విలీనమయిన తరువాత కొద్దికాలం సైనికపాలనలో ఆ తరువాత పౌరప్రభుత్వం పేరుతో అధికారుల ఆదీనంలోనే ఉన్నది.

1952 నుండి 1956 వరకు తెలంగాణ నిర్మాణానికి అవకాశం రాకమునుపే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణతో తెలంగాణ అస్థిత్వం అంతరించి పోయింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను విస్మరించి, తెలంగాణ ప్రజలను దోపిడీ చేసి అణచివేసిన ఆ రాజకీయ శక్తులే ఇప్పుడు తెలంగాణను ఉద్ధరిస్తామని అంటున్నాయి.

తెలంగాణ ఉద్యమం చారిత్రాత్మకమైన మలుపులు తిరిగి వెయ్యివందికి పైగా బలిదానాల తరువాత తెలంగాణ రాష్ట్రం ప్రకటించబడింది. తొలిదశ ముల్కి వ్యతిరేక ఉద్యమం, 1969 ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వలసవాద ఆదిపత్యానికి వ్యతిరేకంగా సాగినవే. అయితే ఈ రెంటికంటె భిన్నంగా 1990 నుండి రాష్ట్రమేర్పడేవరకు సాగిన ఉద్యమంలో గతంకంటే బహుజన మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నరు.

తెలంగాణ నవ నిర్మాణం పేరుతో ఎవరికి వాళ్ళు ప్రణాళికలు సిద్ధంచేస్తున్నారు. ప్రజల ఆశలను, ఆకాంక్షలను గుర్తుంచుకొని ఉద్యమ ఎజెండాకు మరికొన్ని అంశాలను అదనంగా జోడించి తెలంగాణ నవనిర్మాణం జరగాలి. గతంలో ఏర్పడ్డ కొత్తరాష్ట్రాల ప్రజల కంటె బిన్నంగా తెలంగాణ ప్రజలు సామాజిక మార్పును కోరుకుంటున్నరు. ఐతే ఉద్యమ భాగస్వామ్యులను తెలంగాణ నవనిర్మాణంలో భాగస్వాములుగా చేయవలసి ఉండగా పరిస్థితులు ఇప్పుడు తారుమారవుతున్నాయి. ఇది తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా ప్రజలపై పీడనను తగ్గించలేదని సూచిస్తున్నది. ఆధిపత్య, కులరాజకీయ పార్టీలు, సీమాంధ్ర భావజాలంతో ఉన్న రాజకీయ పార్టీల్లో బహుజనులకు పదవులు ఇవ్వడం వలన కొత్తగా ఒరిగేది ఏమీ ఉండదు. ఎదిగి వచ్చిన నాయకులు కాకుండా నియమించబడిన నాయకులు సామాజిక తెలంగాణ నిర్మాణానికి పెద్ద పాలేర్ల పాత్రే.

విద్యావేత్తలు, బుద్ధిజీవులు సామాజిక ఉద్యమాల్లో పాల్గొనేలా ప్రజలను చైతన్య పరచవలసిన సమయంలో సందిగ్ధంగా వ్యవహరిస్తూ గందరగోళ పరిచారు. అతితెలివి మతవాదాల ముసుగులేసుకుని ప్రజాచైతన్యం పేరుతో విద్యావంతులను సైతం ఒక మాయలోకి నెట్టి సొంతజేబులు నింపుకుంటున్నారు. వీరు పైన చెప్పిన నియమిత నాయకులకంటె ప్రమాదకరం.

తెలంగాణ సెంటిమెంటు అంటు దశాబ్దాలు నెట్టుకొచ్చిన పెద్దలపార్టీలే ఇప్పుడు ఉదార వాదాన్ని వీపునేసుకొని దళితులకు, బిసిలకు మైనారిటీలకు రాజకీయ సాధికారతను కల్పిస్తామంటున్న నాటకీయత మనం చూస్తున్నాం. దళిత ముఖ్యమంత్రి, బిసి ముఖ్యమంత్రి, మైనార్టీ ఉపముఖ్యమంత్రి అంటూ ప్రచారం చేసిన వ్యాపార సంఘాల రాజకీయ పార్టీలనుండి తెలంగాణను రక్షించుకోలసిన బాధ్యత ప్రజలపై ఉన్నది.

సామాజిక, ఆర్థిక ప్రత్యామ్నాయ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని కచ్చితంగా ఇంకా పదిసంవత్సరాలవరకు చూడటం సాధ్యమయ్యే పనికాదు. ఉద్యమ చైతన్యంతో ఊగిపోయిన తెలంగాణ ప్రజలు కొండంత ఆశతో ఒకింత దిగులుతో భయం భయంగా భవిష్యత్తుకోసం ఎదురుచూస్తూ ఉన్నారు.

మా నీళ్ళు, మా ఉద్యోగాలు, మా నిధులు, మా గనులు అని నినాదాలు చేసిన గొంతులు మూగపోయాయి. మతాలు కులాలతో సమానంగా మందబలం, ధనబలంతో కొన్ని పార్టీలకు ప్రభుత్వాన్ని నడిపించే అవకాశం కలిగింది. జనాభా దామాషా పద్ధతిలో కులాల వారిగా పదవుల ప్రతిపాదనలు నడిచినా అది సాధ్యపడదని తేలిపోయింది. కొందరికి అవకాశందక్కినా, పీఠం దక్కినా నిర్ణయాధికారాలు లేక ఒకరికింద తొత్తుగా పనిచేయవలసిందే. మహిళలకు అవకాశమిచ్చినా చెప్పినమాట వినేవాళ్ళు అనే వర్గాన్ని ఎన్నుకోవటం వలన పార్టీ పెద్దల, కుటుంబ పెద్దల పెత్తనమే కాని ప్రజల సంక్షేమం ఏమీ ఉండదు. కుటుంబ వ్యవస్థలో ఉండే డొల్లతనము లేకుండా తెలంగాణ నవనిర్మాణం జరగాలంటే చట్టబద్ధంగా, ప్రణాళికా బద్ధంగా జరగాల్సి ఉంది. కానీ పితృస్వామ్యం, పురుషస్వామ్యం మహిళా భాగస్వామ్యాన్ని అంగీకరించడంలేదు అన్నది నగ్నసత్యం. కొద్దిమందికి అవకాశమిచ్చినా చెప్పినమాట వినేవాళ్ళు చేతులు కట్టుకొని తలలు ఊపేవాళ్లు కూతవేటుదూరంలో కనుసైగలకు అందుబాటులో ఉండే బృందం వారే అందులో ఉంటరు.

చెట్టుపేరు చెప్పి పబ్బంగడుపుకునే నాయకులు అంబేద్కర్, జ్యోతిరావుపూలే నుండి అందరిపేర్లను ఉటంకిస్తూ ప్రజలకు బూడిదనామాలు పెడ్తనే ఉన్నారు.

చెయ్యవలసినది చెయ్యని నాయకులు – చెయ్యకూడనివి చేస్తున్న నాయకులు ఈరెండు రకాల కునాయకులనుండి రాష్ట్రాన్ని రక్షించుకోవలసిన బాధ్యత ప్రజలపైన ఉన్నది. ముఖ్యంగా బహుజనులపైన ఉన్నది. పాతపార్టీలు పాతస్వభావాలను కొత్తరూపాలతో కొత్త కొత్త భాష్యాలతో మడత మాటలతో మన ముందుకొచ్చేసాయి. వాటినుండి మనని మనం రక్షించుకొని మనంగా నిజాయితీగా ఐక్యంగా ప్రభుత్వాన్ని నిలదీయవలసిఉన్నది. సామాజిక తెలంగాణ నవనిర్మాణానికి అవసరమయితే ఉద్యమించాల్సిఉన్నది.

నవనిర్మాణంలో తీసుకోవలసిన చర్యలు (నా అభిప్రాయంలో)

1) తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, తెలంగాణ భాష, చరిత్ర సాహిత్యాలపై పరిశోధనలు చేసి రికార్డు చెయ్యాలి, తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన సాహిత్యాన్ని పొల్లుపోకుండ జాగ్రత్త పరచిరేపటి తరానికి అందించాలి. పాఠ్యపుస్తకాల్లో

# ABOUT US



Nagamani